


ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం । 21 మార్చి 2026 । ■ 12 పేజీలు



- రాష్ట్ర బడ్జెట్‌పై భిన్న స్వరాలు...!
- సర్కారు నిర్ణయంపై తలోమాట
- పీఆర్సీ ప్రస్తావనపైఉద్యోగుల పెదవి విరుపు
- విద్యారంగానికి అరకొర నిధులే..
- బడుగు బలహీన వర్గాలకు నిరాశే
- ఉద్యోగులకు ఉచిత వైద్యంపై హర్షం..
- కేటాయింపులు నామమాత్రమే
- వంతెనల నిర్మాణంపై స్పష్టత కరువు
- ప్రాజెక్టుల పూర్తిపై అనుమానాలు
- కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా

వివరాలు 10లో

# అభివృద్ధి మాట.. సంక్షేమ బాట
## మోదం.. ఖేదం

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆశల బడ్జెట్‌పై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్నింట్లో మోదం.. మరి కొన్నింట్లో ఖేదం అన్న చందంగా బడ్జెట్ ఉందని జిల్లా వాసులు అంటున్నారు. బడ్జెట్‌పై అధికార పార్టీ నేతలు ప్రశంసలు కురిపిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు కురిపిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు సహా ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం ముందుకు సాగుతుందన్న ఆశాభావం జిల్లా వాసుల్లో వ్యక్తమవుతున్నది. బడ్జెట్ వ్యవసాయం, సాగునీటిపారుదల విద్య, వైద్యం, అటవీ గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి వంటి రంగాలకు ఊతం ఇస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్లపై బహుజనులు పెదవి విరుస్తుండగా, అల్ప సంఖ్యలో ప్రభుత్వ వైఖరికి మద్దతుగా బడ్జెట్ రూపకల్పన జరిగిందనే చర్చ సాగుతోంది. ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేకుండగా, గంపగుత్తగా ప్రకటించడం పట్ల ఆయా వర్గాల ప్రజలు పెదవి విరుస్తున్నారు.

---

మహిళల అక్రమ రవాణా
### కేసులో ముగ్గురి అరెస్టు
■ మరొకరి కోసం గాలింపు ■ ఉపాధికి వెళ్లిన మహిళలే టార్గెట్

జిల్లాలో గ్యాస్ కొరత లేదు..
### ప్రజలు ఆందోళన చెందవద్దు
■ అసత్య ప్రచారాలను నమ్మొద్దు ■ కలెక్టర్ అభిలాష అభినవ్

శివ్వారం ఎర్ర చెరువులో
### గేదెలపై మొసళ్ల దాడి
■ 2 గేదెలను నీటిలోకి లాక్కెళ్లిన మొసళ్లు

"రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. క్రమశిక్షణ, భక్తి భావం కలగలిసిన పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి."
వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్యే ఖానాపూర్

# కనిపించిన నెలవంక



- ఇల వంక చూసే.. నెలవంక
- మత సామరస్యానికి ప్రతీక రంజాన్
- క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం
- రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ గ్రంథం అవతరణ..
- ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు
- దానధర్మాల పండగ రంజాన్
- సుర్మాతో కళ్లకు కొత్త అందం
- నేడు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)
- ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గాలు, మజీద్‌లు..

వివరాలు 6లో

దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్. నియమ నిష్టలతో నెలరోజుల పాటు ప్రతీరోజు ఐదుసార్లు నమాజులు, ఉదయం సహర్‌తో ప్రారంభించి ఇఫ్తార్‌తో విరమణలతో కొనసాగిన 'రోజా' ఉపవాసాలకు నేటితో సెలవు పలకనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శనివారం ముస్లిం సోదరులు 'ఈద్-ఉల్-ఫితర్' రంజాన్‌ను జరుపుకోనున్నారు. ముస్లింలు జరుపుకొనే పండుగల్లో రంజాన్ ఒకటి. ఈ పండుగను ఈద్-ఉల్-ఫితర్ అని వ్యవహరిస్తారు. ఈ పండుగ ఫసలీ కాలమానం ప్రకారం రంజాన్ నెల మొదటి రోజు నుంచి ప్రారంభం అవుతుంది. ఆ రోజు రాత్రి చంద్రుడి దర్శనం చేసుకొన్నప్పటి నుంచి ముప్పై రోజులు ఈ పండుగ జరుపుకొంటారు. ముస్లిములందరు ఈ నెల రోజుల పాటు మహమ్మద్ ప్రవక్త బోధనలను భక్తి శ్రద్ధలతో పఠిస్తారు.




# స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపుల నుప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- శాంతినగర్ పిహెచ్‌సీలో వైద్య సేవల పరిశీలన
- అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు
- వైద్యం.. పారిశుధ్యం.. ప్రజా పాలన
- జిల్లా కేంద్రంలో కలెక్టర్ విస్తృత పర్యటన
- పారిశుధ్య మెరుగుదలకు 'సిఎస్ఆర్' ఆటోలు

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపులో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలించి, చికిత్స వివరాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇటువంటి స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా క్యాంపులలో గుర్తించిన రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సూచించారు. దంతన్‌పల్లి పిహెచ్సిలో గుర్తించిన 10 మంది కంటి వ్యాధిగ్రస్తులలో 5 మందికి రిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా ఆపరేషన్లు చేయించినట్లు గుర్తు చేశారు. నేటి క్యాంపులో కూడా పీడియాట్రిక్, కార్డియాలజీ సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు రిఫర్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, మరో 5-6 రోజుల్లో అదనపు కార్మికులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి సిఎస్ఆర్ నిధులతో మరిన్ని స్వచ్ఛ ఆటోలను సమకూర్చుతామని వెల్లడించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించేందుకు 'గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల' వద్ద సీసీటివి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు, జిల్లా ప్రజలకు రంజన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక లో భాగంగా 33 వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు రోడ్డా వాసవి - రవి దంపతుల గృహ ప్రవేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం 35, 33 వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మౌనిక, సయ్యద్ మెహబూబ్, సుచిత, జ్యోతి, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- సాయుధ బలగాలకు క్రమశిక్షణే ఆయుధం..

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు, నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక పోలీసు సాయుధ ముఖ్య కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ విధులలో నిర్లక్ష్యాన్ని వహించకూడదని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలి అని, విధులలో సమయపాలన పాటిస్తూ ఉండాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సాయుధ కార్యాలయంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆయుధాన్ని పూర్తిగా శుభ్రపరుస్తూ ఉండాలని తెలిపారు. యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. సిబ్బంది వారికి ఉన్నటువంటి సెలవు దినాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి, ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ మహిళలకు రక్షణ కరువైంది

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఆదివాసీ గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పర్ధాన్ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వందన ఆరోపించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణంలో స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ఆదివాసీ గిరిజన మహిళలకు పెళ్లి ఉపాధి, డబ్బుల పేరిట ఆశచూపి కొందరు దళారులు వారిని మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలకు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారని చెప్పారు. నిందితులపై పోలీసులు కఠిన శిక్షలు అమలు చేయకపోవడం వల్ల.. జిల్లాలో మహిళల అక్రమ రవాణా సాగుతోందని వాపోయారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసి.. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించి.. మహిళల అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు.



## జిల్లాలో గ్యాస్ కొరత లేదు

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా


**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్‌లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్‌లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**చెన్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలో ఏకకాలంలో వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానిక సీఐ బన్సీలాల్ తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుబ్బరాంపల్లి వాగు సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో అక్రమంగా నిల్వ ఉంచి రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని, అలాగే పొక్కూర్ సమీపంలో గోదావరి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను వెంబడించి పట్టుకున్నామని పేర్కొన్నారు. మరో రెండు ట్రాక్టర్ల డ్రైవర్లు పోలీసుల రాకను గమనించి పరారైనట్లు ఆయన



తెలిపారు. పారిపోయిన ట్రాక్టర్ డ్రైవర్ల పై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పట్టుబడ్డ మూడు ట్రాక్టర్లను తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ అధికారులకు అప్పగిస్తామని ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే సహించేది లేదని ప్రతిరోజు స్పెషల్ టీం ఆధ్వర్యంలో అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న వారిపై నిఘా ఉంటుందని, ఇప్పటికైనా వారు తమ పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

**జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సీదార్ల రామ్మోహన్ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సీదార్ల ఉదయ్ కుమార్ లు శుక్రవారం మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే డిక్షనరీలను పంపిణీ చేసిన వారిద్దరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, శెట్టి రాజశేఖర్, లక్ష్మయ్య, నాగలక్ష్మి, గీత, స్వరూప, వెన్నెల, స్వరూప, వనిత పాల్గొన్నారు.



## కుప్టి గ్రామంలో తీవ్ర విషాదం.. చికిత్స పొందుతూ సర్పంచ్ మృతి

**కుభీర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రెండు నెలల కిందట బైంసా సాత్నూల్ వద్ద కంటైనర్‌ను ఎర్టికా వాహనం ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో కుప్టి గ్రామ సర్పంచ్ పోతుగంటి గంగారంకు తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. అప్పటినుంచి నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఇవాళ(శుక్రవారం) మృతి చెందాడు. గంగారం అంత్యక్రియలు స్వగ్రామంలో సాయంత్రం జరగనున్నాయి. నిరుపేద కుటుంబంలో పుట్టి రిజర్వేషన్ల పుణ్యమా అని ఎలాంటి ఖర్చు లేకుండా గ్రామస్తులు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. గెలిచిన కొద్ది రోజులకే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు కంట తడిపెడుతున్నారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 5కు చేరింది.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## కలెక్టరేట్ ఎదుట ధర్నాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్

**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీలన్నింటినీ అమలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంక టేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచి పోయినప్పటికీ ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల



విషయంలో అవక తవకలు జరిగినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యం లో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో రైతు బంధు విడుదల చేస్తున్నామ ని ప్రకటించడం రైతులను మరోసారి మోసం చేయడమేనన్నారు. మంచిర్యాల మార్కెట్ రోడ్డులో రోడ్డు వెడల్పు పేరుతో ఇష్టారీతిన కట్టడాలను, షాపులను కూల్చి వేయడం సరైంది కాదన్నారు. కొంత మంది అధికారులు కాంగ్రెస్ పార్టీకి అనుకూ లంగా వ్యవవహరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ మే ఏర్పాటు అవుతుందని, సుస్థిరమైన పాలన అందించి అక్రమాలు, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరా జుల శ్రీదేవి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముకేశ్ గౌడ్, బీజేపీ నాయకులు కొయ్యల ఏమాజీ, దుర్గం అశోక్, వెంకటేశ్వర్, ఎనగందుల క్రిష్ణమూర్తి, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, కుర్ర చక్రవర్తి, సత్రం రమేశ్, బొట్ల సత్యం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉంది

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిం డర్‌లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిం డర్‌ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిం డర్‌లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో చోరీ

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని రవినగర్ శ్రీ అభయాంజ నేయ స్వామి ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి, సీసీ కెమెరా వైర్లను ధ్వంసం చేసి, రెండు న్నర కిలోల వెండి ఆభరణాలను అపహరించుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయ తలుపులు తెరిచి ఉండ టాన్ని గమనించిన పూజారులు, కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దొంగతనాలను అరి కట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఈద్గా వద్ద ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### గ్రామ సర్పంచ్ పెందూర్ అనుసయా అర్జున్ ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ పరిశీలన

**జైనూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

ముస్లింల పవిత్ర పండుగ ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)ను పురస్కరించుకొని ఈద్గా మైదానం వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులుముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులను జంగం సర్పంచ్ అనుసయా ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ తోకలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈద్గా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. రంజాన్ పండుగ నమాజ్ కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నివసతులు కల్పిస్తున్నట్లు సర్పంచ్ అనుసయా అర్జున్ ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ తెలిపారు. ముఖ్యంగా మంచినీటి



సదుపాయం, పరిసరాల శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ యంత్రాంగం పండుగ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి మైదానాన్ని సిద్ధం చేస్తుందని వారు పేర్కొన్నారు.



## ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ మెటీరియల్ వ్యయం, వివిధ పెండింగ్ పనుల పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలం, విభాగం వారీగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వినియోగించుకుం టూ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నిధుల వ్యయంలో పారదర్శకత ప్రదర్శించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరామ్, ఏఈఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రజా కళాకారుడు సబ్బని కృష్ణకు జాతీయ 'కళారత్న' పురస్కారం

### బహుజన సాహిత్య అకాడమీ ఘన సన్మానం

### 46 ఏళ్ల కళా ప్రస్థానానికి దక్కిన గుర్తింపు

### 7రాష్ట్రాల ప్రతినిధుల సమక్షంలో అవార్డు ప్రధానం

**బెల్లంపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ గడ్డపై పుట్టి, తన గళంతో విప్లవ గీతాలను ఆలపిస్తూ, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన ప్ర ముఖ ప్రజా కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కామ్రే డ్ సబ్బని కృష్ణను ప్రతిష్టాత్మక "కళారత్న నేషనల్ అవా ర్డు" వరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఆయ నకు ఈ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించా రు. నాలుగు దశాబ్దాల కళా తపస్సు.. గత 46 సంవ త్సరాలుగా కళామతల్లి సేవలో తరిస్తున్న సబ్బని కృష్ణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి తన ప్రస్థానాన్ని ప్రా రంభించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా ఆయన అం దించిన సేవలు అనన్యం. కేవలం ఒక కళాకారుడిగానే కాకుండా, రచయితగా, గాయకుడిగా, దర్శకుడిగా ఆయన ప్రతిభ బహుముఖమైనది. తన సుదీర్ఘ ప్రస్థా నంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో వేలాది ప్రదర్శనలు ఇచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రజా బాణీలే ఆయుధాలుగా.. ప్రజల భాష ను, వారి కష్టాలను, జానపద బాణీలను జోడించి పాట లు అల్లడంలో సబ్బని కృష్ణది అందెవేసిన చేయి. నాటి కలు, నాటకాలు, వీధి నాటకాలు, నృత్య నాటికలతో పాటు తెలంగాణా ఆత్మ అయిన ఒగ్గు కథల ద్వారా పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. దోపిడీ పాలనకు చరమగీతం పాడాలని, ఎర్రకోటపై ఎర్రజెండాను ఎగురవేయాలని నినదించిన ఆయన విప్లవ భావజాలం ప్రతి పాటలోనూ ప్రతిధ్వనిస్తుంది. మాజీ కేంద్ర నాయకుడిగా రాజకీయ రంగంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఘనంగా పురస్కా ర ప్రదానం బి.ఎస్.ఎ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ అవార్డు ప్రధానోత్సవంలో దేశంలోని ఏడు రాష్ట్రాల నుండి వచ్చిన కవులు, కళాకా రులు, రచయితలు, గాయకులు మరియు మేధావుల సమక్షంలో సబ్బని కృష్ణను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో బి.ఎస్.ఎ నేషనల్ జనరల్ సెక్రటరీ డా. యు. సుబ్రహ్మణ్యన్, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి. విష్ణువర్ధన్, కాన్ఫరెన్స్ కన్వీనర్లు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. హర్షం వ్యక్తం చేస్తున్న మేధావులు రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి అవార్డును అందుకున్న సబ్బని కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠినచర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ భూ సేకరణ, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జ్ నిర్మాణాల పురోగతి, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్ గంగా నది పరివాహక ప్రాం తాల మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఇసు క అక్రమ రవాణా చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ఆకస్మి క తనిఖీలు చేయాలని, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు టోకె న్ పద్ధతి ద్వారా ఇసుకను ఉచితంగా అందించాలని అన్నా రు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్, చనాక- కోరట ప్రాజెక్టుల నిర్మాణం కొరకు అవసరమైన భూ సేకరణ ప్రక్రి య వేగవంతం చేసి గడువులోగా అందించాలని ఆదేశిం చారు. పట్టాదారులు, సాగుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి ద్వారా ఇల్లు కోల్పోయి, ఇప్పటి వరకు పరిహారం బాధితులకు వెంటనే అందజేయాలని ఆదేశించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్ లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

# రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు



**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**మసీదులు ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు.**
**ఈద్గా మైదానం వద్ద రేపు ఉదయం ట్రాఫిక్ ఆంక్షలు**
**ఈద్గా మైదానాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ.**
**రాత్రి నుండి కొనసాగనున్న బందోబస్తు ప్రక్రియ**



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రేపు రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని ఈద్గా మైదానం, మరియు మసీదులలో ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో దాదాపు 250 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈరోజు రాత్రి నుండి పటిష్ట బందోబస్తు ప్రక్రియ మొదలవుతుందని, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఉండాలని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రేపు ఉదయం ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలు ఉండనున్న కారణంగా ట్రాఫిక్ డైవర్షన్ ఉండనున్నట్లు, ప్రజలు పట్టణంలోని అంతర్గత రోడ్లను, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణంలో పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్

# సరఫరా పకడ్బందీగా సాగాలి

**గ్యాస్ సిలిండర్ల స్టాక్ వివరాలు తెలపాలి**
**గ్యాస్ ఏజెన్సీలు గృహ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ సరఫరా చేయాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్ల స్టాక్ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వసతి గృహంలో సరిపడ సిలిండర్ల నిల్వ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు వసతి గృహాల అవసరాలకు అనుగుణంగా సమయానికి సరఫరా చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వాహకులు గ్యాస్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సరఫరా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత తహసీల్దార్లకు సమాచారం అందించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తరచూ వసతి గృహాలను తనిఖీ చేసి గ్యాస్ సిలిండర్ల నిల్వను పరిశీలించాల్సిందిగా పేర్కొన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, వసతి గృహాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాద్ సత్యగ్రహ దినోత్సవం

**వాంకిడి, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్లో శుక్రవారం మహాద్ సత్యగ్రహ దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహాల్కార్ అశోక్ మాట్లాడుతూ 1927లో మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో అంబేద్కర్ నాయకత్వంలో జరిగిన ఈ సత్యాగ్రహం భారత చరిత్రలో ఒక కీలక ఘట్టమని వివరించారు. అప్పుడు దళితులకు ప్రజా తాగునీటి వనరులైన చెరువులు, కుంటలు ఉపయోగించే హక్కు లేకపోవడంతో అంబేద్కర్ చవ్దార్ ట్యాంక్ వద్దకు వెళ్లి నీరు తాగి సమాన హక్కుల కోసం చారిత్రక పోరాటాన్ని ప్రారంభించారని చెప్పారు. ఈ సత్యాగ్రహం ద్వారా అంబేద్కర్ సమాజంలో సమానత్వం, మానవ హక్కుల ప్రా ముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. తాగునీటి హక్కు కోసం ఆయన చేసిన ఈ ఉద్యమం దళితుల ఆత్మగౌరవాన్ని పెంచి, సామాజిక న్యాయ సాధనకు దారి తీసిందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తూ సమాన హక్కుల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం దుర్గాజీ, విజయ్, దుర్గం శ్యాంరావు, రాజేశ్వర్, వినేష్, రోహన్, విఠల్, రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యంలో నియామకానికి

# ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం



**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని వివిధ కేటగిరీలలో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, అగ్నివీర్ కేటగిరీలలో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదల చేయడం జరిగిందని సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు అయిన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన నివాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి) కేటగిరీలలో నియామకం జరుగుతుందని అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ 2 కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ఠ వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐ.టి.ఐ. , డిప్లొమా, ఎన్.సి.సి. అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 1, 2026 లోగా సమర్పించాలి. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా జూన్ 1, 2026 నుండి జూన్ 15, 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు ఇతర సమాచారం కోసం www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు. తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని మధ్యవర్తులు ఏజెంట్లకు ఎలాంటి పాత్ర లేదని పౌరసంబంధాల అధికారి అన్నారు.



# విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





- పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ప్రజా పాలన ప్రగతిపై సమీక్ష
- నర్సరీల నిర్వహణ భేష్
- మొక్కల సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలి
- మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి కీలక సూచనలు చేసిన కలెక్టర్
- విద్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నెన్నెల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటితో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మురుగు కాలువల వ్యవస్థ, పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి మొక్కలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రికేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు. ఈ అంశాల సమర్థవంతమైన నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్య బోధన చేయాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి, మధ్యాహ్న భోజనం నాణ్యత, సౌకర్యాల కల్పన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదిగే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించి సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై, మండల పంచాయతీ అధికారి, పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం



**పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ (కాండ్లి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సుగుణ

**జైనూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

రంజాన్ మాసం చివరి రోజున జైనూర్ మండలం జంగామ్ గ్రామంలో డీసీసీ అధ్యక్షురాలు అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. అక్తర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ విందులో ఆమె ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం ద్వారా శాంతి, అభివృద్ధి సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షైక్ ముఖిద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెందోర్ ప్రకాష్, సర్పంచులు అనుసయా అర్జున్, మనోహర్, సింధు నాగేష్, ఉయిక చందు, గణపత్, మాజీ వైస్ ఎంపీపీలు షైక్ రషీద్, చిల్లే లక్ష్మన్, జంగం ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ డైరెక్టర్ కృష్ణ, , నాయకులు యాదవ్, భుజంగ్ రావ్, జామిల్, షెడ్మా రావ్, షైక్ రహీమ్, సంజీవ్, సాబీర్, హల్తాఫ్, నర్సింగ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన రంజాన్ మాసం క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఆకలి విలువను తెలుసుకొని పేదవారికి సహాయం చేయాలనే సందేశాన్ని రంజాన్ అందిస్తుందని అన్నారు. జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ ఈద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**

సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు బోధనలో ఉపయోగపడేలా రూపొందించిన కాలసూచిని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. సాంఘిక శాస్త్ర బోధనలు ఉపాధ్యాయులకు ఉపయోగపడే విద్య ప్రమాణాలు బోధనా పద్ధతులు, బోధన సోపానాలు, వర్తమాన అంశాలు, తదితర అంశాలతో ఈ డైరీ రూపొందించబడిందని ఉపాధ్యాయులకు ప్రతిరోజు ఉపయోగపడేలా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా కృత్రిమ మేధ సాంకేతికత ద్వారా తయారుచేసిన ఆటల ద్వారా బోధన పద్ధతులను తయారు చేసిన ఉపాధ్యాయుడు సంతోష్ కుమార్‌కు మద్రాస్ నుండి పొందిన సర్టిఫికెట్ ను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ ఖేదొడ్కర్, ప్రధాన కార్యదర్శి ఓర్స రాజేందర్, అధ్యక్షులు గోవర్ధన్, సభ్యులు స్వామి, రమేష్, నీరజ్, అమోల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఈద్-ఉల్-ఫితర్

## ఇల వంక చూసే.. నెల వంక..



**■'రోజా'కు ఇక సెలవు.. ■ముస్తాబైన ఈద్గాలు.. మసీదులు ■నేడు ఈద్-ఉల్-ఫితర్**




ముస్లీంలు అత్యంత పవిత్ర మాసంగా బావించే పండుగ రంజాన్, ముస్లీంలకు ముఖ్యమైన పెద్ద పండుగ రంజాన్ అంటే మనలో చెలరేగే చెడు. ఆలోచనలు, ఆధర్మ, అసత్యం లాంటి అరిషడ్వర్గాలను రూపిమాపేది. రంజాన్‌ను రమదాన్ అని కూడా అంటారు. హిందు వుల్లాగే ముస్లీంలు చంద్ర మాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. రంజాన్‌కు నెల రోజుల ముందు ప్రాంరభమైన ఉపవాల దీక్ష (రోజా) పండుగ ఒక రోజు ముందు ముగుస్తుంది. నెల మొదలైనప్పటి నుండి ఉపవాస దీక్ష (రోజా) ప్రారంభిస్తారు. ఇది ఎంత నిష్ఠగా చేస్తారంటే, ఆహార పానీయాలే కాదు, ఆఖరికి నోట్లో సహజంగా వచ్చే లాలాజలాన్ని కూడా మింగరు. సూర్యోదయానికి ముందు తిని, ఇక రోజంతా ఖాళీ కడుపుతో వుంటారు. సూర్యుడు అస్తమించిన తర్వాత పండ్లతో ఉపవాస దీక్ష (రోజా) విరమిస్తారు. అలా తెల్లవారుఝామున ఆహారం తీసుకోడాన్ని సహర్, అని అంటారు. సాయంత్రం దీక్ష పూర్తియిన తర్వాత తీసుకునే ఆహారాన్ని ఇఫ్తార్ అని అన్నారు. ఉపవాస (రోజా) భయ భక్తులు, శ్రద్ధాసక్తులు కలగడానికి ఉపవాస అవసరం.

రంజాన్ పర్వదినాల్లో రోజా పాటించడం ఉత్తమం. అని ఖూరాన్‌లో చెప్పినందున ముస్లీంలు ఇష్టంగా రోజా పాటిస్తారు. క్రమశిక్షణకు మారుపేరు రంజాన్. నెల మొత్తం నిష్ఠగా వుంటూ ఆధ్మాతిక చింతనతో గడుపుతారు. పండుగ పర్వది నాన్ని పురస్కరించుకోని ధనికులే కాదు. పేదవారు కూడా శక్తి కొద్దీ దానధర్మాలు చేస్తారు. రంజాన్ అమావాస్య చీకట్లను అధికమించి సాయంత్రం ఆకాశంలో నెల వంక (చాంద్) కనబడగానే మరుసటి రోజు ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకుంటారు. పండగ రోజు ఉదయం స్తానాలు అచరించిన తరువాత ముస్లీంలు కొత్త బట్టలు దరించి, అత్తరు సెంటు, కంటికి సుర్మా పెట్టుకొని ఈద్గాకు వెళ్లేముందు కొద్దిగా అల్పాహారంగా సేమీయా తీసుకొని పట్టణంలోని ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక నమాజ్‌లు (ప్రార్ధన)లు చేస్తారు. నమాజ్ అనంతరం వయోబేదం లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబాకర్ అని పండుగ శుభాకాంక్షలను తెలుపుకుంటారు. యావత్ ప్రపంచంలో ముస్లీంలు ఈ పండుగను అత్యంత భక్తి ప్రపత్తులతో ఆనందోత్సాహాలతో మధ్య జరుపుకుంటారు. రంజాన్ అంటేనే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది ప్రతి ముస్లిం ఇంట్లో తయారుచేసే ప్రత్యేక వంటకాలు హలీం, హరీస్, సేమీయా, డబల్‌క మీటా, కిరా, బిర్యాని, షీర్, ఖుర్మాల తీపితో పాటు ప్రత్యేక వంటకాలను తయారు చేసి భుజిస్తారు. వీటిని మతాలకు అతీతంగా అందరూ ఇష్టపడుతారు. రంజాన్ నెలలో ప్రతి ముస్లీం పేదవారికి దాన ధర్మాలు (జకాత్ ఫిత్రా) ఇస్తారు. పేదవారికి ఫిత్రా ఇవ్వడం వలన తన కుటుంబానికి మంచి జరుగుతుందని బావిస్తారు. రంజాన్ మాసం ప్రాంరంభం కాగానే ప్రతి రోజు ముస్లీంలు కఠోరమైన ఉపవాస దీక్షతో పాటు ప్రత్యేక తరవిక్ నమాజ్‌లతో ఖురాన్ గ్రాంథాన్ని పఠిస్తారు. రాత్రి వేళలలో ప్రత్యేక ప్రార్ధనలు, ఆధ్యాత్మీక భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు అల్లాహ్‌ను స్మరిస్తూ గడుపుతారు. ప్రతీ మనిషి మరణం తరువాత ప్రపంచంలో తాను చేసుకున్న తప్పులు, పొరపాట్లపై పై లోకంలో అల్లాహ్ ముందు సమాధానం ఇచ్చుకోవాలని అందుకు తగిన ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుంది. అందుకే తాను చేసిన తప్పులను క్షమించమని కోరిన భక్తులకు అల్లహ్ కరుణించి క్షమాభిక్ష పెడతాడని ముస్లింలు ప్రగాఢంగా నమ్ముతారు. అందుకే ఈ నెల రోజులు

## సందడిగా మారిన దుకాణ సముదాయాలు..

రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ దుకాణ సముదాయాలు సందడిగా మారాయి. సోమవారం  రంజాన్ పండుగ నిర్వహించనున్న ముస్లీం సోదరులు వివిధరకాల సామాగ్రి కోసం దుకాణాల్లో కొనుగోళ్లు చేయడంతో మార్కెట్ ప్రాంతమంతా సందడి నెలకొంది.





**దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్. నియమనిష్టలతో నెలరోజుల పాటు ప్రతీరోజు ఐదుసార్లు నమాజులు, ఉదయం సహర్‌తో ప్రారంభించి ఇఫ్తార్‌తో విరమణలతో కొనసాగిన 'రోజా' ఉపవాసాలకు నేటితో సెలవు పలకనున్నారు.. జిల్లా వ్యాప్తంగా శనివాం ముస్లీంలు 'ఈద్-ఉల్-ఫితర్' రంజాన్‌ను ఘనంగా జరుపుకోనున్నారు.. ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేయనున్నారు. మత పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఖురాన్ సూక్తులు చేయనున్నారు.. రంజాన్ సందర్భంగా ఉదయం నుంచి పండగ వాతావరణం నెలకొననుంది.. ఒకరినొకరు 'ఈద్ ముబారక్..!' అంటూ  శుభాకాంక్షలు తెలుపుకోనున్నారు.. ఖర్జూరం, షీర్‌కుర్మాను తమ బంధవులకు, మిత్రులకు అందజేయనున్నారు.. ఈ పాటికే ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఈద్గాలను ముస్తాబు చేశారు. ప్రార్థనల కోసం షామియానాలు మైకులు, మంచినీటి వసతి ఏర్పాట్లు చేశారు.**

రంజాన్ మాస దీక్షల(రోజా)కు ముస్లీంలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. మానవులను భయభక్తుల వారిగా తీర్చిదిద్దడం వారి మనసును పరి శుద్ధంగా మార్చడం అల్లాహ్ హృదయ పాపాలు, చెడుమార్గాలు తడబాటు చూపిస్తూ మంచి మార్గాల వైపు నడపించడమే రంజాన్ ఉపవాస దీక్ష అని ముస్లీంలు భావించడం వల్ల దీక్ష  (రోజా)లకు అత్యంత ప్రాధా న్యత ఇచ్చి దీక్ష పాటిస్తారు. ఎవరైతే నెల రోజులు ధర్మ నిష్టతో ఆత్మ పరిశీలనతో, పరలోక ప్రతి ఫలాపేక్షతో రంజాన్ రోజాలు పాటిస్తారో అతని పాపాలను అల్లాహ్ మన్నిస్తాడని దైవ ప్రవక్త అల్లాహ్ బోధించాడు.



## సన్మార్గం చూపే రంజాన్

### ముగిసిన రోజా ఉపవాస దీక్షలు

దైవిక భావనలతో, ధార్మిక చింతనలతో గడుపుతూ... 30 రోజుల పాటు రోజా ఉప వాస దీక్షలు, నిత్యం నమాజుల తర్వాత సోమవారం 'ఈద్- ఉల్-ఫితర్' (రంజాన్) పండుగ ను జిల్లా ప్రజలు నిర్వహించుకోనున్నారు. ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఉపవాస దీక్షలను ముగించారు. అనంతరం నెలవంక దర్శనంతో ఆనందోత్సాహాల మధ్య 'ఈద్-ఉల్-ఫితర్' (రంజాన్) వేడుకలు జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లాలో రంజాన్ రోజున ఉదయం ఆయా ప్రాంతాల్లోని ఈద్గాలలో ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీ. కాగా జిల్లాలోని ఈద్గాలను శుభ్రం చేసి, షామియానాలు, మంచినీటి వసతి కల్పించారు.




## జనగణన ప్రక్రియ పారదర్శకంగా
# పకడ్బందీగా జరగాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- తెలంగాణలో తొలిసారి జనగణన
- అంతా డిజిటల్ మయం
- సెన్సస్-2027 శిక్షణా తరగతులు ప్రారంభం
- ఏప్రిల్ 26 నుంచి 'సెల్ఫ్ ఎన్యూమరేషన్'
- ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి వివరాలు నమోదు కావాలి
- అధికారులకు కలెక్టర్ ఆదేశం

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక టిటిడిసిలో సెన్సస్-2027 (జనగణన)పై టెక్నికల్ అసిస్టెంట్లు, ఛార్జ్ క్లర్కులకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సెన్సస్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని, ఇందుకోసం సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ వంటి ప్రత్యేక యాప్‌లు, పోర్టల్స్ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కింద ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందనీ, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ కింద మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా నమోదు ప్రక్రియను చేపడతారనీ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, ప్రతిరోజూ తహసీల్దార్లకు నివేదికలు అందించాల్సి ఉంటుందనీ, ప్రతి ఇంటితో పాటు ప్రతి వ్యక్తిని ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పక్కాగా సర్వే జరగాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్ల మధ్య పని విభజన సమానంగా ఉండాలని, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, పర్యవేక్షకురాలు నలందప్రియ, మాస్టర్ ట్రైనర్లు వినయ్, జగన్, శ్రీహరి, ఇతర అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో 'తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్' ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో 'టాస్క్' ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులలో ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని, అలాగే, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాల పైనిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువత ఈ ఉచిత, నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, ఈడియం బండి రవి, టాస్క్ మేనేజర్ సాయి, బోధన సిబ్బంది, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్
# సరఫరా పకడ్బందీగా సాగాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్ల స్టాక్ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వసతి గృహంలో సరిపడ సిలిండర్ల నిల్వ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు వసతి గృహాల అవసరాలకు అనుగుణంగా సమయానికి సరఫరా చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వాహకులు గ్యాస్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సరఫరా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత తహసీల్దార్లకు సమాచారం అందించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తరచూ వసతి గృహాలను తనిఖీ చేసి గ్యాస్ సిలిండర్ల నిల్వను పరిశీలించాల్సిందిగా పేర్కొన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, వసతి గృహాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## దావత్-ఎ-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎస్పీ

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో శుక్రవారం ముస్లిం పోలీస్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల దావత్-ఎ-ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ముస్లిం పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ మాసం పవిత్రతను, నెలరోజుల పాటు చేసే ఉపవాస దీక్షలు, అల్లాహ్ ను ప్రార్థించడం గురించి ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ సాయికిరణ్, నిర్మల్ డివిజనల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె రంజాన్ మాసం క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఆకలి విలువను తెలుసుకొని పేదవారికి సహాయం చేయాలనే సందేశాన్ని రంజాన్ అందిస్తుందని అన్నారు. జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ ఈద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.



## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రంజాన్ శుభాకాంక్షలు !

**ఉట్నూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆకాంక్షించారు.



# వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం, కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో, జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల పనుల కు సంబంధించి అధికారులతో, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా బస చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వసతి గృహాలలో ఏవైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన వసతి గృహాలలో త్రాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, పైకప్పు లీకేజీ మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, విద్యుత్ సంబంధిత పనులు, లెవెలింగ్ పనులు, తదితర నూతన మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తుల పనులను చేపట్టాలని అన్నారు. పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, అధికారులు పాల్గొన్నారు.



## కవ్వాల్‌లో రంజాన్ కిట్ పంపిణీ

జన్నారం, మార్చి 20 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న 'రంజాన్ తోఫా' కిట్స్‌ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఎంపీడీవో, ఇంచార్జి ఎమ్మార్వో చేతుల మీదుగా కవ్వాల్ గ్రామంలో శుక్రవారం రోజు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పార్టీ నాయకులు మరియు అధికారులు, ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## మరణంలోనూ జీవితం

### అయిల్ల మల్లేష్ నేత్రదానంతో ఇద్దరికి చూపు



బెల్లంపల్లి, మార్చి 20 (ప్రభాత సమాచారం)
మరణం శరీరాన్ని మట్టిలో కలిపేయవచ్చు.. కానీ ఆశయాన్ని కాదు. పుట్టెడు దుఃఖంలో ఉన్నా, తన కళ్లతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపి మరణంలోనూ జీవిస్తున్నారు బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన అయిల్ల మల్లేష్. గుండెపోటుతో మరణం.. సేవా సమితి చొరవ కన్నాల గ్రామానికి చెందిన అయిల్ల మల్లేష్ (55) శుక్రవారం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. కుటుంబం మొత్తం విషాదంలో మునిగిపోయిన తరుణంలో, మల్లేష్ బావమరిది మరియు జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్ నేత్రదానం యొక్క విశిష్టతను వివరించారు. మరణం తర్వాత కూడా ఒక మనిషి మరొకరి రూపంలో ఈ ప్రపంచాన్ని చూడవచ్చనే గొప్ప విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యుల సాహసోపేత నిర్ణయం తమ ఇంటి యజమానిని కోల్పోయిన బాధను పక్కన పెట్టి, సమాజ హితం కోరి మల్లేష్ భార్య అయిల్ల పద్మ, కుమారుడు సాయితేజ, కుమార్తెలు ప్రీతి, ప్రియాంకలు నేత్రదానానికి ముందుకు వచ్చారు. వారి అంగీకారంతో సదశయా ఫౌండేషన్ సహకారంతో వా.ఎ. ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ గారు మల్లేష్ పార్థివ దేహం నుండి నేత్రాలను సేకరించారు. 13వ నేత్రదాన కార్యక్రమం – అభినందనల జల్లు ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ, "అయిల్ల మల్లేష్ కుటుంబ సభ్యుల స్ఫూర్తి అనన్యసామాన్యం. జనహిత సేవా సమితి తరపున ఇది 13వ నేత్రదాన కార్యక్రమం. మనిషి మరణించిన తర్వాత శరీరం కాలి బూడిద కాకుండా, అవయవ దానం ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చు. మరణించిన ఎనిమిది గంటల లోపు నేత్రాలలోని కార్నియా పొరను సేకరించడం ద్వారా ఇద్దరు అంధులకు చూపు నిచ్చే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, బ్రెయిన్ డెడ్ అయినప్పుడు అవయవదానం చేస్తే ఎనిమిది మంది ప్రాణాలు కాపాడవచ్చని, శరీర దానం వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు. పాల్గొన్న ముఖ్యులు నేత్రదానం అనంతరం వా.ఎ. ప్రసాద్ ఐ బ్యాంక్ వారు అందించిన ప్రశంసా పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాతరి మూర్తి, జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్, గుమ్ముల చందు, కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, బంధుమిత్రులు మరియు కన్నాల గ్రామ ప్రజలు మల్లేష్‌కు నివాళులర్పించారు.

## బాసర ట్రిబుల్ ఐటీ ఎదుట తేజస్విని కుటుంబ సభ్యుల ఆందోళన




ముథోల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)
ఈనెల 16న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన విద్యార్థిని తేజస్విని కుటుంబ సభ్యులు శుక్రవారం బాసర ట్రిబుల్ ఐటీ గేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ బిడ్డకు లుకేమియా లేదని పేర్కొన్నారు. లుకేమియా ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. కళాశాలకు వచ్చి వచ్చి గంటసేపైనా ఎవరూ స్పందించడం లేదని వారు ఆరోపించారు. తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని బైటాయించారు. సెక్యూరిటీ గార్డులతో కళాశాల గేటు ఎదుటే తమను అపివేశారని మండిపడ్డారు.



## విద్యార్థులతో వెట్టి చాకిరీ

### విద్యార్థులతో ఇసుక మోపిస్తున్న హాస్టల్ వార్డెన్
### వీడియో తీసి గ్రూపులో షేర్ చేసిన స్థానికులు
### విచారణ చేపట్టిన అధికారులు

మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)
విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులతో హాస్టల్ వార్డెన్ ఇసుక తట్టలు మోపించడం మంచిర్యాల జిల్లాలో చర్చనీయాంశమైంది. శుక్రవారం హాస్టల్ విద్యార్థులు ఇసుక తట్టలు మోస్తున్న దృశ్యాలను, స్థానికులు వీడియో తీసి వాట్సాప్ గ్రూపులో షేర్ చేశారు. మంచిర్యాల జిల్లా సాయి కుంటలోని ఇంటిగ్రేటెడ్ బాలుర వసతిగృహం విద్యార్థులతో హాస్టల్ వార్డెన్ కు సన్నిహితుడైన ఓ నాయకుడు హాస్టల్ దగ్గరలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు సమాచారం. అయితే ఇసుకను మోసేందుకు హాస్టల్ వార్డెన్‌తో నాయకుడు దారుణానికి పాల్పడ్డారు. విద్యార్థులతో ఇసుక తట్టలు మోపించారు. ఈ దృశ్యాలను వీడియోలు తీసి స్థానికులు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. ఆ వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు, వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం కాస్త జిల్లా అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతోహాస్టల్‌కు వెళ్లి అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...**

ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహం దగ్గర ఓ నాయకుడు చేపట్టిన ఇంటి నిర్మాణం కోసం వార్డెన్ విద్యార్థులతో ఇసుకను మోపించడం పై ఆందో ళన వ్యక్తం చేశారు విద్యార్థి నాయకులు. వార్డెన్ పై చర్య లు తీసుకోవాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయ కుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



తాండూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ యూస్నీరాణి, లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ ముడిమడుగుల సురేష్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేయించుకుని గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడుకోవాలని సూచించారు. వైద్యులు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా గ్రామపంచాయతీ సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జీవనశైలి మార్పులతో వచ్చే వ్యాధులను దూరం చేసుకోవడం కోసం యోగా, ఎక్సర్ సైజులు చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు స్వాతి, కళ్యాణ్, శిల్పా, తారక్, జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో 291 మంది పేషెంట్లను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, ఎండీ ఈసా, వార్డు సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి పై వీధి కుక్కల దాడి

మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)
వీధి కుక్కల దాడిలో ఓ బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటన మంచిర్యాల జిల్లా లో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ నాలుగో డివిజన్‌లో ఎన్నం సతీష్ కుమారుడు హర్షవర్ధన్ ఇంటి బయట ఆడుకుంటుండగా సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. గమనించిన కుటుంబ సభ్యులు కుక్కలను తరమానడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాయి. బాలుడిని ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బాబుకు ప్రమాదం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కాలనీలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయని దారి వెంట నడిచి వెళ్లే బాటసారులపై వెంబడిస్తున్నాయన్నారు. అధికారులకు విన్నవించిన సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. వీధి కుక్కల బెడద అధికంగా ఉండని బయటికి వెళ్లాలంటే ప్రాణాలను భయం గుప్పెట్లో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని కాలనీవాసులు వాపోయారు. అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## 'కాల్ మీ బే 2' లోకి

# శృతి హాసన్!

అనన్య పాండే ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ 'కాల్ మీ బే'. 2024 లో వచ్చిన ఈ సిరీస్‌ను కొలిన్ డికన్హా తెరకెక్కించగా.. గుర్ఫతే పిర్జాదా, విహాన్ సమత్, విర్ దాస్, మినీ మాథుర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఒక ధనవంతురాలిగా జీవించిన బే, తన విలాసవంతమైన జీవితాన్ని కోల్పోయి, ముంబైలో తనకంటూ ఒక గుర్తింపును ఎలా సంపాదించుకుంది అనే అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. హిందీలో తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళం, మలయాళం కూడా డబ్ చేయబడి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక కాల్ మీ బే సూపర్ సక్సెస్ కావడంతో.. అమెజాన్ ప్రైమ్ వీడియో సీజన్ 2 కూడా ఉంటుందని అధికారికంగా ప్రకటించింది. ప్రజెంట్ ఈ సిరీస్‌కు సంబంధించిన వర్క్ జరుగుతుందని తెలుస్తుండగా.. తాజాగా ఈ వెబ్ సిరీస్‌లోకి హీరోయిన్ శృతి హాసన్ భాగం అయినట్లు తెలుస్తోంది. ఇందులో శృతి ఒక కీలక పాత్రలో కనిపించనుందని టాక్. దీంతో ఈ సిరీస్‌పై ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. కాగా.. ఈ కొత్త సీజన్ మరింత డ్రామా, హాస్యంతో పాటు ఊహించని మలుపులతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధం అవుతుండగా ఇందులో పలువురు నటీనటులు భాగం కాబోతారని టాక్.




## వాయిదా పడ్డ 'దృశ్యం 3'

మలయాళ స్టార్ నటుడు 'మోహన్ లాల్'కి మంచి గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో దృశ్యం ఒకటి. ఈ చిత్రం మలయాళ వర్షన్ ఇతర భాషల్లో విడుదల కాకపోయినా, చాలా భాషల్లో రీమేక్ అయ్యింది. అన్ని ప్రాంతాల్లో విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఈ సీనియర్ నటుడు నటించిన ఎన్నో సినిమాలు ఇతర భాషల్లో విడుదలయ్యాయి. దృశ్యం సిరీస్ నుండి ఇప్పటికే రెండు భాగాలు వచ్చాయి. ఆ రెండు మంచి ప్రేక్షకాదరణ పొందాయి.దృశ్యం 1 థియేటర్లలో విడుదల అయ్యి భారీ విజయాన్ని అందుకుంటే, దృశ్యం 2 మాత్రం నేరుగా ఓటీటీలో విడుదలయ్యింది. ప్రస్తుతం దృశ్యం 3 చిత్రీకరణ జరుగుతుంది. మలయాళంలో సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయినా జీతూ జోసఫ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాను ఏప్రిల్ 2వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా విడుదల వాయిదా పడింది.కొత్త విడుదల తేదీని మరికొన్ని రోజుల్లోనే ప్రకటించనున్నారు. దృశ్యం 1, 2 తెలుగు రీమేక్ లలో విక్టరీ వెంకటేష్ హీరోగా నటించాడు. మరి 'దృశ్యం 3'ని నేరుగా తెలుగులో విడుదల చేస్తారా? లేక విక్టరీ వెంకటేష్ దీన్ని కూడా రీమేక్ చేస్తాడా అనేది చూడాలి. ఏదేమైనా 'దృశ్యం 3' ఎప్పుడు వస్తుందా అని మలయాళ ప్రేక్షకులతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మలయాళ 'దృశ్యం'లో హీరోయిన్గా నటించిన మీనా తెలుగులో కూడా నటించింది.



## ఇదిగిదిగో.. ఈగో రాజా

'శంబాల' చిత్రంతో విజయాన్ని అందుకున్న ఆది సాయికుమార్ తమిళంలోకి అడుగుపెడుతున్నారు. ఆయన కథానాయకుడిగా తమిళంతోపాటు, తెలుగులోనూ ఓ చిత్రం రూపొందుతోంది. సతీష్ ముఖ్యపాత్రని పోషిస్తున్నారు. గురు శరవణన్ దర్శకుడు. ఎస్.జి.ఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై జి.సురేష్ నిర్మిస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలతోపాటు ఇతర మాస్ అంశాలతో రూపొందుతున్న ఈ సినిమాకి 'ఈగో రాజా' అనే పేరుని ఖరారు చేశారు. ఉగాది సందర్భంగా గురువారం టైటిల్ పోస్టర్‌ని విడుదల చేశారు. "ఆది సాయికుమార్, గురు శరవణన్‌ల కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ద్విభాషా చిత్రమిది. మాస్ అంశాలతో అలరించేలా ఈ చిత్రం ఉంటుంద"ని సినీ వర్గాలు చెప్పాయి.



## మేలో సూర్య చిత్రం

సూర్య కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'కరుప్పు' చిత్రాన్ని మే 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు. ఆర్.జె.బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. త్రిష కథానాయిక. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ప్రకాశ్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు నిర్మించారు. మాస్ అంశాలతో కూడిన వాణిజ్య ప్రధానమైన సినిమా అని... కథ, కథనాలు, పాత్రలోని గాఢత ప్రేక్షకులకు భావోద్వేగాల్ని పంచుతాయని సినీ వర్గాలు చెప్పాయి. ఇంద్రన్స్, నట్టి, శ్వాసిక, అనఘ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: సాయి అభ్యంకర్.




- రాష్ట్ర బడ్జెట్‌పై భిన్న స్వరాలు...!
- సర్కారు నిర్ణయంపై తలోమాట
- పీఆర్సీ ప్రస్తావనపైఉద్యోగుల పెదవి విరుపు
- విద్యారంగానికి అరకొర నిధులే..
- బడుగు బలహీన వర్గాలకు నిరాశే
- ఉద్యోగులకు ఉచిత వైద్యంపై హర్షం..
- కేటాయింపులు నామమాత్రమే
- వంతెనల నిర్మాణంపై స్పష్టత కరువు
- ప్రాజెక్టుల పూర్తిపై అనుమానాలు
- కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ఆదిలాబాద్ జిల్లా వాసుల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్‌పై జిల్లావాసులు గంపెడాశలు పెట్టుకున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో భట్టి జిల్లాపై వరాలు కురిపిస్తారా..? లేదా అని ఆశతో ఎదురు చూశారు. కాగా శుక్రవారం విడుదలైన ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తోందని అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా.. తాజా బడ్జెట్ తో ప్రభుత్వం ప్రజలను మోసం చేసేలా వ్యవహారిస్తోందని ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. ప్రజా సంక్షేమం.. అభి వృద్ధిని పూర్తిగా విస్మరిస్తోందని మండిపడుతున్నారు. కాగా ఈ బడ్జెట్ పై వివిధ పార్టీల నాయకులు వారి అభిప్రాయాన్ని ఈ విధంగా తెలియజేశారు.

**బీసీ వర్గాలను మోసం చేసేలా బడ్జెట్**
**పాయల్ శంకర్, ఎమ్మెల్యే, ఆదిలాబాద్**
గత 9 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ బీసీలకు న్యాయం జరగడం లేదు. ఈ బడ్జెట్ లో బీసీల గురించి ఎక్కడా ప్రస్తావన లేకపో వడం దురదృష్టకరం. ఐక్య ఆంధ్ర ప్రదేశ్ కాలంలో కనీసం రూ. 1 లక్ష వరకు సబ్సిడీ రుణాలు లభించేవని,కానీ ప్రస్తుతం తెలంగాణలో బీసీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైంది. రాష్ట్ర ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో అందకపోతుండగా, విమాన ప్రమాదంలో మరణించిన వారికి రూ.2 కోట్లు ప్రక టించడం ప్రజలను మభ్యపెట్టే చర్యగా అభివర్ణించారు. వ్యవ సాయ రంగానికి సంబంధించి ఫసల్ భీమా యోజన అమలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నిర్మాణ పథకా నికి రూ.23,000 కోట్ల కేటాయింపులు ప్రకటించినప్ప టికీ, వాస్తవ ఖర్చు కేవలం రూ.3,000 కోట్లకు పరిమిత మైంది. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. గత మూడు బడ్జెట్లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆక్షేపించారు.

**సామాన్యులకు వరంగా బడ్జెట్..**
**డా.నరేష్ జాదవ్, డీసీసీ అధ్యక్షుడు**
ఆదిలాబాద్ అసెంబ్లీలో డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవే శపెట్టిన వార్షిక బడ్జెట్ పూర్తిగా సామాన్య, పేద ప్రజల పక్షపాతిగా ఉంది. ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, సీఎం దార్శనికతకు ఈ బడ్జెట్ అం పడుతోంది. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా మొత్తం 3,24,234 కోట్ల వ్యయంతో ప్రవే శపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి, అలాగే విద్య, సాగు నీటి రంగాలకు సింహభాగం కేటాయించడం సంతోషకరం. పేద ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ.. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 75 లక్షల జీవిత బీమా కవరేజీని అందించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" తీసుకురావడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గ నిర్ణయం.

**కమీషన్ల కోసం..**
**జోగురామన్న, మాజీ మంత్రి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**
కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం తెలంగాణ ప్రజల చేతుల్లో గుండు సున్నా పెట్టింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాళ్ళ కోసం కమిషన్ బడ్జెట్ తప్ప ప్రజల సంక్షేమ బడ్జెట్ కాదు. అన్ని వర్గాల ప్రజలను రైతులను మహిళలను ఉద్యోగు లను యువతను మోసం చేసేలా ఉంది. ప్రతి కులస్తులకు కార్పొరే షన్ ప్రకటిస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ । మొండి చేయి చూపగా మైనార్టీ లకు సైతం నామమాత్రంగా నిధులు కేటాయించడం సిగ్గుచేటు. ఉద్యోగుల పిఆర్సి రిటైర్మెంట్ బెనిఫిట్స్, జాబ్ క్యాలెండర్, ఇరిగేషన్, విద్యా విధానం, సంస్కరణలు అన్ని బూటకం మాటలేనని ఈ బడ్జెట్ లో నిరూపితమవుతోంది. మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కక్కుర్తి కి పడుతోంది. ఉమ్మడి జిల్లాలో ఒక్క ఇరిగేషన్ పై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం రైతాంగాన్ని విస్మరించిందని. పేర్కొన్నారు.

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ బడ్జెట్‌లో జిల్లాకే కేటాయింపులు నామామాత్రంగానే దక్కాయి. బడ్జెడ్‌పై బోలెడు ఆశలు పెంచుకున్న జిల్లా ప్రజలకు నిరాశ కలిగింది. తెలంగాణ శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి

26,674 కోట్లు, వైద్యశాఖకు రూ. 13,679 కోట్లు, కార్మికశాఖకు రూ. 998 కోట్లు, మహిళ శిశు సంక్షేమాశాఖకు రూ.3143 కోట్లు, పర్యటక రంగానికి రూ. 1224 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7934 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ 12, 511 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ. 3769 కోట్లు, ఆరోగ్య శ్రీకి రూ. 1143 కోట్లు, ఉపకార వేతనాలకు రూ. 4343 కోట్లు, కల్యాణలక్ష్మి పథకానికి రూ.3683 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ. 2080 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ. 4305 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు రూ. 5500 కోట్లు, చేయూత పథకానికి రూ. 14,861 కోట్లు, రైతుభరోసాకు రూ. 18వేల కోట్లు, అరు గ్యారంటీల అమలుకు రూ. 50,713 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ. ఐదు వేల కోట్లు కేటాయించారు.

**పేద, ధనిక తేడా లేకుండా..**
బడ్జెట్‌లో పేద, ధనిక, మధ్యతరగతి అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1.5 కోట్ల కుటుం బాలకు ఇంది రమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున బీమా వర్తించనుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి దీనిని అమలు చేయనున్నట్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో వెల్లడించారు. ఈ పథకం అమల యితే జిల్లాలోని 1.20 లక్షల కుటుంబాలకు జీవిత బీమా వర్తించనుంది. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అందరికి బ్రేక్‌ఫాస్టు పథకాన్ని అందిస్తామని బడ్జెట్‌లో వెల్లడించారు. దీంతో పాటు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిం చారు. ఈ పథకాలను 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వివరించారు.

**6వేల మంది విద్యార్థులకు..**
జిల్లాలో అల్పాహారం పథకం అమలయితే 16వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేస్తే ఐదు వేల మంది విద్యార్థులకు లబ్ది చేకూర నుంది. ఈ పథకాల అమలయితే జిల్లాలో విద్యాభివృద్ధికి బాటలు పడనున్నాయి. రాష్ట్రంలో ప్రజారోగ్యం వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. రాజీవ్ ఆరోగ్య ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు యం ప్యానేల్ ప్రైవేటు ఆసుపత్రులలో 1998 వ్యాధులకు చికిత్స పొందవచ్చని చెప్పారు. ఈ మేరకు ప్రతీ ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తామన్నారు. దీంతో జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం

**అంకెల గారడిగా బడ్జెట్..**
**కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి నిధులు కేటాయించ లేదు. నియోజకవర్గాల అభివృద్ధికి బడ్జెట్‌లో సీడీపీ నిధులకు కేటాయింపులు లేవు.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ఊసేలేదు. ఆరుగ్యారంటీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేయూత పెన్షన్ల పెంపు ఊసెత్తలేదు. ప్రాజెక్టులకు సరిపడా నిధులు కేటాయించ లేదు. నియోజకవర్గాల్లో కొత్త రోడ్ల నిర్మాణా నికి నిధుల కేటాయింపు జరుగలేదు. ఆటో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారు.

**ప్రజా సంక్షేమానికి పెద్దపీట..**
**అత్రం సుగుణక్క, డీసీసీ అధ్యక్షురాలు**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలు, అకాంక్షలను అద్దం పట్టేలా ఉంది. బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి పెద్కపీట వేశారు. బడ్జెట్ ద్వారా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమతు ల్యంగా నిధులు కేటాయించడం అభినందనీ యం. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టం చేసింది.

**కార్మిక రంగంపై చిన్నచూపు..**
**బోగే ఉపేందర్, సీపీఐ జిల్లా నాయకులు**
రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో కార్మిక రంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూసింది. కార్మిక రంగానికి తక్కువ నిధులు కేటాయించారు. ఆర్టీసీకి నిధులు కేటాయించలేదు. అరు గ్యారంటీలపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు. సింగరేణికి రావాల్సిన బకాయిలు రూ 50వేల కోట్లపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తవన తీసుకుర్ఛలేదు. రాష్ట్ర బడ్జెట్‌పై కార్మిక, కర్షక వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి.

**హామీని నిలబెట్టని బడ్జెట్..**
**కాంపల్లి ఊశన్న, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకుడు**
ప్రభుత్వం విద్యా రంగానికి 15 శాతం ని? దులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పెర్కొన్న హామీ వరుసగా మూడవ బడ్జెట్‌లో కూడా నేరవేరలేదు. గత సంవత్సరం విద్యా రంగా నికి 7.58 శాతం కేటాయించగా ఈ సంవత్స రం 8.22 శాతం నిధులు మాత్రమే కేటాయి ంచారు. బడ్జెట్‌ను సమీక్షించి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలి. డీఏ ఏరి యర్స్, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడం విచారకరం.

**మంచిర్యాల, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. శాసనసభలో ప్ర వేశపెట్టిన వార్షిక బడ్జెట్ రూ.

3,24,234 కోట్లపై బ హుజనులు పెదవి విరుస్తుండగా, అల్ప సంఖ్యలో ప్ర భుత్వ వైఖరికి మద్దతుగా బడ్జెట్ రూపకల్పన జరిగిం దనే చర్చ సాగుతోంది. జిల్లాకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేకుండగా, గంప గుత్తగా ప్రకటించడం పట్ల ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వ నిర్ణయంపై పెదవి విరుస్తున్నారు.

**విద్యా రంగానికి మొండి చేయి....**
రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజలకు కనీస అవసరాలైన విద్యా రంగానికి మొండి చేయి చూపడంపై వ్యతిరేక స్వరా లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూపులకు జనాకర్షకంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వివిధ రంగాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆరో పణలు వ్యక్తమవుతున్నాయి. బడ్జెట్‌లో విద్యా, మాన వ వనరులకు కేటాయించింది రూ. 26,674 కోట్లు కా గా, కేటాయించిన మొత్తంలో ఆయా రంగాలకు కేవ లం 8.2 శాతం కావడంతో ప్రభుత్వం విమర్శలను మూట కట్టుకుంటోంది. ఇంటర్మీడియట్ వరకు విద్యా సంస్థల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయంపై హ ర్షధ్వానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యారంగానికి గత సంవత్సరాని కంటే రూ. 3,566 కోట్లు అదనంగా కే టాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, మ ధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకే సరిపోతుందన్న అభిప్రాయాలు ఉ న్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలి క వసతుల మెరుగుదల, మెనూ అమలుపై అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయి స్తామని మేనిపెస్టోలో పేర్కొన్నప్పటికీ ఆ హామీ నె రవేర్చలేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ. 1056 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించా లనే డిమాండ్‌లు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**బడ్జెట్ ఆశాజనకంగా ఉంది...**
**డీసీసీ అధ్యక్షుడు, పిన్నింటి రఘునాథరెడ్డి**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజ నకంగా ఉంది. గతేడాదితో పోలిస్తే బడ్జెట్‌లో అన్ని వ ర్గాలకు కేటాయింపులు పెరిగాయి. వివిధ పథకాల అ మలుకు బడ్జెట్ రూపేణా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి. బడుగు, బలహీన వర్గాలకు బ డ్జెట్‌లో పెద్దపీట వేయడం శుభపరిణామం.

**వాస్తవికత లేని బడ్జెట్**
**టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతికుమారి**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం జనాకర్షణే తప్ప... వాస్తవికత కానరావడం లేదు. వి ద్యా రంగానికి అరకొర కేటాయింపులు చేయడం వి చారకరం. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద ఉచిత వైద్యం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. విద్యాలయా ల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏ ర్పాటు ఆహ్వానించదగ్గ విషయం. ఉద్యోగులకు పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం.

**బడుగు వర్గాలకు నిరాశే....**
**రంగు రాజేశం, కన్వీనర్ సామాజిక న్యాయ వేదిక**
బడ్జెట్ బడుగు బలహీన వర్గాలకు నిరాశే మిగిల్చింది. తెలంగాణలోని మెజార్టీ వర్గాలైన బీసీ, ఎస్సీ వర్గాల సంక్షేమం విషయంలో ని ర్థిష్ట ప్రతిపాదనలు బడ్జెట్‌లో కనిపించడం లేదు. నిధుల కేటాయింపు నామ మాత్రంగా ఉంది. బీసీ వర్గాలకు రూ.12.511 కోట్లు కే టాయించ గా, దళిత వర్గాల సంక్షేమం కోసం రూ.11, 784 కోట్లు కేటాయించారు. ఆయా వర్గాల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం అన్యాయం.

**బడ్జెట్ సవరణ చేపట్టాలి...**
**పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్**
బడ్జెట్‌లో తక్షణమే సవరణలు చేపట్టాలి. తెలంగా ణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నివేదిక ను ప్రభుత్వం విస్మరించింది. నివేదికకు భిన్నంగా కాం గ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యకు వత్తాసు పలికింది. విద్యారంగానికి గతంలో 7.57 శాతం నిధులు కేటా యించగా, ప్రస్తుతం 8.2 శాతం మాత్రమే కేటాయిం చారు. పెరిగిన వ్యయం కారణంగా ప్రభుత్వ నిర్ణయం సమంజసం కాదు. విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించేలా బడ్జెట్ సవరణ చేపట్టాలి.



### ఆరు గ్యారెంటీలు
## వెంటనే అమలు చేయాలి
### బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం రాష్ట్ర కార్యదర్శి ప్రవంతిరెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్య పెడుతోందని ముఖ్యంగా రైతు భరోసా నిధులు విడుదల చేయడం, పంటల బీమా పథకం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని, రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు విశాల్, సుజిత్, ఆంజనేయులు గౌడ్, శంకరయ్య పాల్గొన్నారు.

**ఆరు గ్యారంటీల అమలులో సర్కారు విఫలం..**
**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారంటీల ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో ఆర్టీవో లోకేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండున్నర సంవత్సరాలు గాడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం హయాంలో రైతుల జీవన పరిస్థితుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. అతివృష్టి, అనావృష్టితో ప్రతి ఏటా పంటలను నష్టపోతున్నారు. ఆశించిన స్థాయిలో దిగుబ డులు రాక. మార్కెట్లో గిట్టుబాటు ధర లేక. పెట్టిన పెట్టుబడి కోల్పోయి. అప్పుల్లో కూరుకు పోతున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పిన రైతులకు అనేక హామీలు ఇచ్చిన సర్కార్... ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికే సర్కార్ రైతు సమస్యలపై దృష్టి సారించి. రైతు భరోసా. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## హామీల అమలుపై బీజేపీ పోరాటం

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రావుల రామనాథ్, చిన్నారెడ్డి, విలాస్, రమేష్, సాగర్, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం : ఎంపీ గోడం నగేష్ ఆరోపణ

**ఆదిలాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంపీ నగేష్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతకుముందు బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ శ్రీ, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యాలయంలోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ... రైతులకు రావాల్సిన రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలని మోసగిస్తోందని ధ్వజమెత్తారు. రైతు భరోసా నిధులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేం ద్రం అమలు చేసే పసల్ బీమా యోజన పథకం అమలు చేయకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేదవ్యాస్, హనుమండ్లు, శివ గౌడ్ పాల్గొన్నారు.



## పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో అధికారుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ రాందాస్‌ను సన్మానం చేశారు. ఆయన మాజీ మంత్రి మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఈ కార్యక్రమంలో ధర్మాజీ, రాజేందర్, వెంకట్ రాంరె డ్డి, పతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, అమెడ శ్రీధర్, మాజీ సర్పంచ్, రవికిరణ్, పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణా ముఠా అరెస్టు

**బెజ్జూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
పేద మహిళలను లక్ష్యంగా చేసుకొని తమ మేనకోడళ్లని చెబుతూ.. ఉత్తరాది రాష్ట్రాలకు విక్రయిస్తున్న మానవ అక్రమ రవాణా ముఠాను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు కౌటాల సీఐ బి. సంతోషకుమార్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. బెజ్జూర్ పోలీసుస్టేషన్ పరిధిలో గతేడాది సెప్టెంబర్‌లో ఇద్దరు మహిళల మిస్సింగ్ కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా సెల్‌ఫోన్ లొకేషన్, సాంకేతిక ఆధారంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం ఆత్రేయపురంలో బాధితులను ప్రత్యేక బృందం గుర్తించి సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబీకులకు అప్పగించింది. బెజ్జూర్ మండలానికి చెందిన ఇద్దరు యువతులు ఉద్యోగం కోసం మంచిర్యాల ప్రాంతానికి వెళ్లారు. చెన్నూర్ మండలం కిష్టంపేటకు చెందిన దంపతులు ముడిమాడుగుల ప్రశాం త్, సవితలు పని కల్పిస్తామని వారితో పరిచయం పెంచుకున్నారు. మహారాష్ట్ర సిరోంచకు చెందిన మహేశ్ సహాయంతో పేద యువతులకు డబ్బు ఆశ చూపించి ఇతర ప్రాంతాల వారితో వివాహాలు జరిపిస్తామని ప్రలోభపెట్టారు. వారు అంగీకరించకపోవడంతో నిందితులు కుట్ర పన్ని, వారిని బెదిరించి బలవంతంగా ఇద్దరిని రైలులో మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్లారు. యువతుల మేనమామ అని చెప్పి అక్కడి ఇద్దరితో ఆలయంలో వివాహాలు జరిపించి.. ఒక్కొక్కరి భర్త వద్ద నుంచి రూ.2.50 లక్షల చొప్పున రూ.5 లక్షల నగదు తీసుకున్నారు. బాధి తులను అక్కడే వదిలి నిందితులు పరారయ్యారు.



**రిమాండ్‌ఖు తరలింపు...**
ప్రధాన నిందితులు ముడిమాడుగుల ప్రశాంత్, సవిత దంపతులు, మహేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి సెల్ ఫోన్లు, సిమ్‌కార్డులు, ఆధార్, పాన్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపర్చారు. పరారీలో ఉన్న మధ్యప్రదేశ్‌కు చెందిన నిందితుడైన రాహుల్‌ను త్వరలో పట్టుకుంటామని సీఐ తెలిపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తా మని హెచ్చరించారు.


## గంజాయి మొక్కలు స్వాధీనం

**భీంపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
భీంపూర్ మండలం బేల్సరీరాంపూర్ గ్రామంలో గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు జైనథ్ సీఐ శ్రావణ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పక్కా సమాచారం మేరకు ఎస్సై విక్రమ్ సిబ్బందితో శుక్రవారం బేల్సరీ రాంపూర్ లో గంజాయి సేవిస్తున్న రాజుకుమార్ను అరెస్టు చేసి 13 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నాగోరావ్ పెరట్లో ఐదు గంజాయి మొక్కలు, శ్రీనివాస్ అనే వ్యక్తి పెరట్లో మరో నాలుగు గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. శ్రీనివాస్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.



### కాంగ్రెస్ సీనియర్ నేత
## మునీర్ అహ్మాద్ రాజీనామా

**ఆసిఫాబాద్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియామకాలపై అసంతృప్తి సెగ తగిలింది. జిల్లా కమిటీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత మునీర్ అహ్మద్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ శుక్రవారం తన డీసీసీ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ పదవికి రాజీనామా చేశారు. అనేక సంవ త్సరాలుగా పార్టీలో పనిచేస్తున్న సీనియర్ నేతలను పక్కా నా పెట్టి.. పార్టీ కొత్తగా వచ్చిన వారికి జిల్లా కమిటీలో చోటు కల్పించడం..! సీనియర్లను అవమానించడమేనని వాపోయారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. మండల అధ్యక్షుడు. జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడి గా సేవలందించిన ఆయన. తన అనుభ వానికి ఈ పదవి తగదని పేర్కొన్నారు. గతంలో జిల్లా అధ్యక్ష. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవులకు ప్రయత్నించిన ప్పటికీ పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వలేదనీ చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఇకపై తాను పార్టీలో సాధారణ కార్యకర్తగా సేవలు కొనసాగి స్తానని స్పష్టం చెప్పుకొచ్చారు.



## గేదెలపై మొసళ్ల దాడి

**జైపూర్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శివ్వారం ఎర్ర చెరువులో మొసళ్ల కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి.. శివ్వారం గ్రామానికి చెందిన గెల్లు సారక్క, లంబు సంపత్‌రెడ్డిల గేదెలు గురువారం మేత కోసం శివ్వారం అటవీ ప్రాంతం వెపు వెళ్లాయి. వేసవికాలం కావడం చెరువులో నీరు తాగడానికి అక్కడికి వెళ్లిన రెండు గేదెలను మొసళ్లు నోటితో కరిచి లోపలికి లాక్కెళ్లి దాడి చేసి చంపాయి. శుక్రవారం స్థానికులు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు. మృతి చెందిన ఒక్కో గేదె విలువ రూ.60 వేల ఉంటుందని బాధితులు తెలిపారు. అటవీ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పశువైద్యాధికారులు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఎర్ర చెరువులో మొసళ్ల ఉన్నట్లు స్థానికంగా ప్రచారంలో ఉంది. ఇప్పటివరకు పశువులు, మనుషులపై మొసళ్లు దాడి చేసిన ఘటన లేదు. ఇదే తొలిసారి జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

## పిచ్చుకలకు గూళ్లు ఏర్పాటు

**నిర్మల్, మార్చి 20 (ప్రభాత సమాచారం)**
అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వివిధ ప్రాంతాల్లో గూళ్లను ఏర్పాటు చేశారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పిచ్చుకల నివాసాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా మహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్రాధికారి, సారంగాపూర్ పాల్గొని పిచ్చుకల యొక్క ప్రాముఖ్యత, వాటి అంతరించుట గల కారణాలు, పర్యావరణ పరిరక్షణలో వాటి యొక్క పాత్ర గురించి విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ, పాఠశాల పరిసరాలలో వ్యర్థంగా పడి ఉన్నటువంటి ప్లాస్టిక్ డబ్బాలతో పిచ్చుకల కోసం ఆహారం మరియు నీటి వసతులను కల్పించే విధంగా తొట్టిలను విద్యార్థులతో చేయించి పాఠశాల ఆవరణలో గల చెట్లకు కట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు, వెన్నెల, సుజాత ఎఫ్‌బిఓలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



“ప్రపంచమంతా స్వార్థంతో నిండిపోయింది. నేను ఒంటరి అయిపోయాను” అని మనలో మనం చాలా సార్లు అనుకునే ఉంటాం. ఇంతకీ ఒంటరి అవటం అంటే ఏమిటి? మనతో ఎవరూ లేకపోవటమే కదా. కానీ, మర్చిపోతున్న విషయం ఒకటుంది. మనమీద మనకు నమ్మకం లేనప్పుడే చిన్న ఫెయిల్యూర్‌ని కూడా భరించలేకపోతున్నాం. అంటే.. మనల్ని మనం నమ్మటం లేదు.



# ఒక ఫెయిల్యూర్ ఎదురైతేనే!

## సక్సెస్ అంటే తెలిసేది

**ఇంటర్వ్యూ, ఎగ్జామ్, స్టార్టప్ ఏదైనా కావచ్చు.. అన్నిసార్లూ మనం సక్సెస్ కాకపోవచ్చు. కానీ, అదే చివరి ప్రయత్నం కాదనే ఆలోచన రాకపోవటం.. మనమీద మనకు నమ్మకం లేకపోవడమే ఫెయిల్యూర్‌కి కారణంగా భావిస్తున్నాం. ఈ ఒక్క బలహీనత మీద పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పేరుతో వందల కోట్ల బిజినెస్ జరుగుతోంది. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ మీద వచ్చిన పుస్తకాలు కానీ, జరిగే క్లాసులు కానీ.. మొత్తంగా చెప్పేది ఒక్కటే. ‘మిమ్మల్ని మీరు నమ్ముకోండి.. మీలో ఉన్న శక్తే మిమ్మల్ని నడిపిస్తుంది’ అని.**

### పరాజయాలు.. పాఠం నేర్పటానికే..

ఏదైనా చేయాలనకున్నప్పుడు మనకు సలహాలిచ్చేవాళ్లు వందల్లో ఉంటారు. కానీ, వాటిలో ఏది ఫాలో అవ్వాలో మనకు మాత్రమే తెలుస్తుంది. పుట్టిన దగ్గరినుంచీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉంటాం. కానీ ఒక్క ఫెయిల్యూర్‌కే కుంగిపోవటం ఎందుకు? అన్న ప్రశ్న చాలు మళ్లీ మనం లేచి నిలబడేందుకు. ఎవరు ఏది చెప్పినా మన నిర్ణయమే చివరిది అనుకున్నప్పుడు అప్పటిదాకా ఉన్న డిప్రెస్డ్ ఫీలింగ్ కనిపించదు. పసి ప్రాయంలో ఒక్క అడుగు వేయలేక కిందపడ్డ వాళ్లే.. నేడు ఎవరెస్ట్ శిఖరాన్ని తమ కాళ్ల కింద చూసుకుని ఆనందిస్తున్నారు. పరాజయాలు ఉన్నదే మనకు పాఠం నేర్పటానికి. ప్రపంచాన్ని ప్రభావితం చేయగల వ్యక్తులు చాలామంది అలాంటి పాఠాలు నేర్చుకున్నవాళ్లే.






### సోనీ.. ఇలా మొదలైంది..

రెండో ప్రపంచ యుద్ధం నుంచి తేరుకున్న జపాన్‌లో మసారు ఇబుకా, అకియో మోరిటా కలిసి ఓ ఎలక్ట్రానిక్ రైస్ కుక్కర్‌ను తయారు చేశారు. ఆ కుక్కర్ పనితీరు ఏమాత్రం బాగుండేది కాదు. అందులో అన్నం వండితే ఒక్కోసారి సరిగ్గా ఉడికేది కాదు. తినడానికి వీల్లేకుండా తయారయ్యేది. అయినా వాళ్లిద్దరూ వెనకడుగు వేయలేదు. ఎంతో కష్టపడి లోపాలను సరిదిద్దారు. అంతా కష్టపడ్డా వారు అమ్మగలిగింది వంద కుక్కర్లు మాత్రమే! ఈ ఎదురుదెబ్బల నుంచి నేర్చుకున్న పాఠాలతోనే వారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల సంస్థ ‘టోక్యో త్సుషిన్ కోగ్యో’ను మొదలుపెట్టారు. అదే ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన సోనీ.

### హ్యారీపోటర్‌ను వద్దు పొమ్మన్నారు..


జేకే రౌలింగ్ రాసిన ‘హ్యారీపోటర్’ నవల ప్రపంచవ్యాప్తంగా ఎంత పాపులరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ, హ్యారీ పోటర్ సిరీస్‌లో మొదటి నవల 12 సార్లు రిజెక్ట్ అయ్యింది. అయినా.. ఆ రిజెక్షన్‌లే రౌలింగ్‌కు పాఠం నేర్పాయి. అమెరికన్ రచయిత స్టీఫెన్ కింగ్స్ రచించిన మోస్ట్ పాపులర్ నవల ‘క్యారీ’ 30 సార్లు రిజెక్ట్ అయ్యింది. ఈ నవల విడుదలైన తర్వాత కూడా అందులో ఉండే కంటెంట్ చాల భయంకరంగా ఉందనే కారణంతో దీన్ని యునైటెడ్ స్టేట్స్ లో ఉన్న అన్ని స్కూళ్లలో నిషేధించారు.




### 3వేల సార్లు ఫెయిల్యూర్..

ఫెయిల్యూర్స్ ఎదురవటం అంటే మన గెలుపునకు బలమైన పునాది పడుతున్నట్టే. అందుకు విద్యుత్ బల్బ్ తయారీ కోసం థామస్ అల్వా ఎడిసన్ పడిన తపన ఓ ఉదాహరణ. ఎలక్ట్రిక్ బల్బ్ నుంచి వెలుతురు చూసేందుకు థామస్ ఎడిసన్ దాదాపు 3వేల సార్లు ఫెయిలయ్యాడు. అయినా ప్రయత్నాలు ఆపలేదు. ఆఖరికి అనుకున్నది సాధించాడు.





### ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే..

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సక్సెస్ ఫుల్ అనిపించుకున్న వాళ్లంతా ఒకప్పుడు రిజెక్ట్ అయినవాళ్లే.. మన టాలెంట్ గురించి పెట్టుకున్న నమ్మకాలు చెదిరిపోయేలాంటి ఓటమి ఎదురైతే ఎవరైనా జంకుతారు. కుంగిపోవడం, ఆ పనుల నుంచి పూర్తిగా తప్పుకోవడం, డిప్రెషన్‌లోకి వెళ్లిపోవడం కనిపిస్తుంటుంది. కానీ, చరిత్రలో తిరుగులేని విజయాలు సాధించిన ఏ మనిషి జీవితం చూసినా సక్సెస్ వెనుక వందలకొద్దీ ఫెయిల్యూర్స్ ఉంటాయి. కానీ, ఫెయిల్యూర్స్ లేకపోతే ఈ సక్సెస్ ఉండేది కాదని కూడా గమనించాలి. సామాన్యంగా ఏ మనిషికీ పుట్టుకతోనే అద్భుతాలు చేసే శక్తి ఉండదు. ఒక గొప్ప పని చేయడానికి ఓ పది లక్షణాలు కావాల్సి వస్తే.. మహా అయితే అందులో ఓ అయిదారు ఉంటాయి. మిగతావి మనం ఫెయిల్యూర్స్ నుంచి నేర్చుకునేవే.

### కుక్క మాంసాన్ని తిని..

వాల్ట్ డిస్నీ మొదటి యానిమేషన్ సంస్థ ‘న్యూమన్ లాఫ్ ఓగ్రామ్’.. 1920లో ఈ సంస్థ తీవ్రమైన ఫైనాన్షియల్ క్రైసిస్‌లో పడింది. ఎంతగా అంటే.. కనీసం రెంట్‌లు కూడా చెల్లించలేని పరిస్థితి ఎదురైంది. కడుపు నింపుకునేందుకు బలవంతంగా కుక్క మాంసాన్ని తినేవాడట వాల్ట్ డిస్నీ. అలాంటి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్న ఆయన 1966లో చనిపోయే నాటికి.. ప్రస్తుత మన లెక్కల్లో చెప్పుకోవాలంటే దాదాపు 32వేల కోట్ల రూపాయలు సంపాదించారు.

### ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఫెయిల్యూర్...

ప్రపంచ సంపన్నుల్లో ఒకరైన బిల్‌గేట్స్ అంటే అందరికీ తెలిసిన వ్యక్తే. మైక్రోసాఫ్ట్ ఫౌండర్‌గా అయన అంటే అందరికీ గౌరవం. కానీ, తాను తొలిసారి ఎంటర్‌ప్రిన్యూర్‌గా మొదలెట్టిన డేటా ప్రాసెస్ అండ్ ఎనలైజ్ చేసే కంపెనీ ‘ట్రాఫ్ ఒ డేటా’ డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత దాన్నుంచి కోలుకుని ఎన్నో కొత్త ఆలోచనలతో మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రారంభించారు. అది ఇప్పుడు ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఆ తర్వాత విజయపరంపరతో ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలిచారు.




### వీళ్లంతా ఫెయిల్యూర్ చూసినవాళ్లే..

హ్యారీపోటర్ రచయిత జె.కె.రౌలింగ్, రివల్యూషనరీ యాపిల్ సంస్థ అధినేత స్టీవ్ జాబ్స్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, విద్యుత్ బల్బ్ కనిపెట్టిన థామస్ ఎడిసన్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్, బాస్కెట్‌బాల్ లెజెండ్ మైఖెల్ జోర్డాన్, మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ ఫిల్మ్ మేకర్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, మిక్కీ మౌస్ క్రియేటర్ వాల్ట్ డిస్నీ, పెయింటింగ్ ఆర్టిస్ట్ విన్సియెంట్ వాన్‌గో, హారర్ నవలా రచయిత స్టీఫెన్ కింగ్.. వీళ్లంతా ఫెయిల్యూర్స్‌ని ఎదుర్కొన్నవాళ్లే.. ఎన్నో ప్రయత్నాల తర్వాత వాళ్లు సక్సెస్‌ను చూశారు.